మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల /నారాయణపేట

# విద్యార్థుల ముఖ కవళికల ద్వారా హాజరు విధానాన్ని పక్కగా అమలు చేయాలి:డీఈఓ



సూచనలు అందిస్తున్న డీఈఓ గోవిందరాజులు

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులందరు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సద్వినియోగం చేసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా డీఈఓ డాక్టర్ గోవిందరాజులు అన్నారు. శుక్రవారం కల్వకుర్తిపట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల స్కూల్‌కాంప్లెక్స్ లో నిర్వహించిన ప్రా థమికపాఠశాలల స్కూల్‌కాంప్లెక్స్ సమావేశాలను ఆయన పర్యవేక్షించారు. శుక్రవారం నుంచి ప్రారంభమైన సమావేశాలు మంగళవారం వరకు జరుగుతాయన్నారు. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులందరు తరగతి గదిలో అనుసరించాల్సిన భోదన పద్ధతులను, బోధనోపకరణాలను తయారు చేసుకొని ప్రదర్శనగా ఉంచాలన్నారు. పాఠ్యపుస్తకానికి, వర్క్‌బుక్, పీరియడ్‌ప్లాన్‌కు తరగతిగదిలో ఉపాధ్యాయులు తమ బోధన విధానాలను కొనసాగించాలన్నారు. నూతన బోధన పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి సమావేశాలు ఉపయోగపడుతాయన్నారు. ఉపాధ్యాయులకు సమయ పాలన ఎంతో ముఖ్యమన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉత్తమ విద్యాబోధన ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడంలో ఉపాధ్యాయులు కార్యోన్ముఖులు కావాలని జిల్లావిద్యాశాఖ అధికారి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులంతా బాధ్యతగా, అంకిత భావంతో పనిచేయాలని, విద్యార్థులు పాఠ్యంశాలు ప్రణాళిక బద్ధంగా బోధించాలని, అందుకు అవసరమైన టీఎల్ఎం, లెసెన్‌ప్లాన్లు, వార్షిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతి తరగతి గదిలో సమర్థవంతంగా అమలుపర్చాలన్నారు. 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థుల మాసపు వారిగా నిర్వహించే పరీక్షల ఆధారంగా వచ్చే మార్కుల జాబితాను జిల్లా విద్యాశాఖకు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, మండల విద్యాధికారి వాసునాయక్, ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రసూణ, స్టాంగ్ టీచర్ వెంకటేశ్వర శెట్టి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి..

**నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజి మంత్రి నిరంజన్ రెడ్డి**



నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజి మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, కార్యకర్తల్లో మనోధైర్యాన్ని, నింపాలని మాజి మంత్రి. సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్బంగా మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులను సిద్దం చేయాలని, గ్రామాల్లో పల్లె నిద్రలు కొనసాగుతాయన్నారు. పార్టీలో పని చేసేనాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. మనం చేపట్టిన అభివృద్ధి పథకాలు కొనసాగే విధంగా అధికారులను సంప్రదించి ముందుకు సాగాలని, కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, నందిమల్ల, అశోక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, సర్పంచ్ చిన్నారెడ్డి, మల్లయ్య, శ్రీనివాస్‌పూర్ నరసింహ, నక్క, మహేష్, శిరివాటి, సురేష్, కంచిరావుపల్లి, బాలస్వామి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో సంబరాలు..



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడంతో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రహమాన్‌ఖాన్, ఆనంద్‌గౌడ్, ఖదీర్, అబ్దుల్ ఖాదర్, జలీల్ పాషా, నీరటి రామచంద్రయ్య ముదిరాజ్, టం కృష్ణ ముదిరాజ్, ఖదీర్, మాణిక్యాల శివరాములు ముదిరాజ్, సంధ లక్ష్మయ్య ముదిరాజ్, కెంచె నరెందర్ పాల్గొన్నారు.

## పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన..



అవగాహన కల్పిస్తున్న పోలీస్ కళాబృందం

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** నర్వ మండలం బెక్కర్‌పల్లి గ్రామంలో ప్రజలకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాల, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాబృందం పోలీసులు సురెందర్‌బాబు మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యాలు నాశనంతోపాటు, ఇంట్లో ఆర్థిక సమస్యలు వాటివల్ల గొడవలు ఇలా మత్తు పదార్థాల వలన అనేక కారణాల వల్ల జీవితాలు నాశనం అయ్యే అవకాశం ఉంది. కావున ప్రజలు మత్తు పదార్థాలకు గంజాయి, డ్రగ్స్, పొగాకు గుట్కాలు మొదలగు వాటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే సైబర్ నేరల నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత అంశాలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కి లేదా డయల్ 100కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామపెద్దలు, విద్యార్థులు, యువకులు, కళాబృందం సభ్యులు సురెందర్‌గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రూక్యనాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్..



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం కో ఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ తేది 30 డిసెంబర్ శనివారం రోజున జాతీయలోక్ అదాలత్ కార్యక్ర మం నిర్వహించబడుతుందని న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. గురువారం కోర్టు ఆవరణలో పోలీసుల సమావేశంలో మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చేయవచ్చని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజలు 30న జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకుని, తమ కేసు సమస్యలు పరిష్కరించుకోవాలని, ఈసందర్భంగా నారాయణపేట డిస్ట్రిక్ట్ అన్ని పోలీస్‌స్టేషన్లు నారాయణపేట, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ధన్వాడ, మక్తల్, కృష్ణ ఇతర స్టేషన్‌లలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని టార్గెట్‌గా ఉన్నా యని తెలిపారు. అన్ని పోలీస్ స్టేషన్‌లలో పెండింగ్‌లో ఉన్న కేసులు ఉన్నవి క్లియర్ చేయాలన్నారు. ఎక్సైజ్‌శాఖలో ఏమైనా పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. సమావేశం లో న్యాయమూర్తులు జి. శ్రీనివాస్, మహ్మద్ ఉమర్, సయ్యద్ జాకియా సుల్తానా, ఫరహీ న్ బేగం, లీగల్‌ఎయిడ్ కౌన్సిల్ కె. లక్ష్మిపతిగౌ డ్, దత్తాత్రేయ, నాగేశ్వరి, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్‌ను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**ఉండవెల్లి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొంకూర్ గ్రామానికి చెందిన ఎం. మద్దిలేటి తండ్రి లక్ష్మన్న ఇటిక్యాల బాలుర గురుకులంలో పని చేస్తున్నాడు. బుధవారం అలంపూర్ ఎక్స్ రోడ్ (చౌరస్తా) ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరలో గల పెట్రోల్ పంపు దగ్గర ప్రతిరోజు మాదిరిగానే టిఎస్ 33 బి 3416 నంబర్ గల బైక్ ఉదయం 8.30 గం.ల ప్రాంతంలో బైక్ పెట్టి వెళ్లాడు. బండిని సాయంత్రం 5.30 సమయంలో వచ్చి చూసుకున్నాడు బండి పెట్టిన ప్రాంతంలో కనబడలేదు. దానిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దొంగిలించారని నిర్ణయించుకుని అతను వెంటనే ఉండవెల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. ఎస్సై మద్దిలేటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ అభిమాని చాపల శేఖర్

**కొల్లాపూర్, డిసెంబరు 07 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా టైగర్ ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల పదవి ప్రమాణ స్వీకారం చేయడంతో కొల్లాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 20వవార్డుకు చెందిన కమాండర్ జీపు డ్రైవర్ చేపల శేఖర్ పట్టణంలోని బండాయగుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం, శివాలయంలో 101 టెంకాయలు కొట్టి తన మొక్కులను తీర్చుకున్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొడంగల్ ఎమ్మెల్యే ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని, కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు రాష్ట్ర మంత్రి కావాలని బండయ్య గుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి, పరమశివుడికి మొక్కుకున్నట్లు ఆయన తెలిపారు. తన కోరికను నెరవేర్చనందుకు గాను బండాయగుట్ట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, శివాలయంలో 101 టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నట్లు వీరాభిమాని చాపల శేఖర్ వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టైలర్ సింగోటం సురేష్, హోటల్ నాగరాజు, సాయికుమార్, చాపల చెంచుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వర్గంలో మనోడు..!

**- కేబినెట్‌లోకి కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావు**

**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రమాణం..**

**- వరుసగా 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు**

**- పడిలేచిన కెరటంపై ప్రత్యేక కథనం..**



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** కొల్లాపూర్ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు రేవంత్‌రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కింది. తెలంగాణ నూతన రెండో సీఎంగా ఎనుముల రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయగా ఆయనతోపాటు 11మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. అందులో ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జూపల్లి కృష్ణారావుకు స్థానం దక్కింది. నూతన మంత్రి వర్గంలో స్థానం లభించడంపై ఉమ్మడి జిల్లా నేతలు జూపల్లికి శుభాకాంక్షలు తెలిపారు.

**జూపల్లి ప్రస్థానం..** ఓసీ, వెలమ సామాజిక వర్గానికి చెందిన జూపల్లికృష్ణారావు 1955 ఆగస్టు 10న ప్రస్తుతం నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దదగడలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బీఏ పూర్తి చేశారు. ఆయన భార్య సుజన, ఇద్దరు కుమారులు వరుణ్, అరుణ్ ఉన్నారు. జూపల్లి కృష్ణారావు బ్యాంక్ ఉద్యోగిగా తన కెరీర్ ప్రారంభించారు. అంచెలంచెలుగా ఎదిగి నిర్మాణ రంగంలోనూ ఎన్నో విజయాలు సాధించారు.

- జూపల్లి కృష్ణారావు 1999, 2004, 2009, 2012, 2014లో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలిచారు. కొల్లాపూర్ వరుసగా 5సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన చరిత్ర జూపల్లిది. వైస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన మంత్రివర్గంలో ఆహారా, పౌరసరఫరాలు, లీగల్ కొలతలు వినిమయ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. తదనంతరం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గంలో ఎండోమెంట్ శాఖ మంత్రిగా కూడా పని చేశారు.
- 2011అక్టోబర్‌లో కాంగ్రెస్ పార్టీని వీడి టీఆర్ఎస్‌లో చేరారు.
- 2011జూలై 4న తెలంగాణ ఉద్యమం సమయంలో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి 2012మార్చి 26న జరిగిన ఉప ఎన్నికలో తిరిగి ఎన్నికయ్యారు.
- 2014లో తెలంగాణ ప్రభుత్వంలో 72,741 ఓట్ల తేడాతో బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై కొల్లాపూర్ శాసనసభ్యుడిగా గెలిచి సీఎం కేసీఆర్ కేసీఆర్ మంత్రివర్గంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.
- 2018లో జరిగి తెలంగాణ రెండో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు.

అయితే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడంతో అప్పటి నుంచి కొల్లాపూర్‌లో రాజకీయంలో జూపల్లి వర్సెస్ బీరం వర్గీయులుగా విడిపోయారు. బీరం బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుంచి కొల్లాపూర్ రాజకీయంలో తరచు విభేదాలు గొడవలు మొదలయ్యాయి. పార్టీలో జూపల్లి ఇమడలేదు. అయితే 2023 ఏప్రిల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో జూపల్లి పాల్గొని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పొంగులేటి, జూపల్లి బీఆర్ఎస్ నుంచి బహిష్కరించడంతో

- 2023లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కొల్లాపూర్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై 28,961 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

**రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో..**

జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకువచ్చి తిరిగి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిపైనే 28వేలపైచిలుకు మెజార్టీతో గెలుపొంది ఓడినచోటే గెలిచి, పడినచోటే నిలిచి తన సత్తాచాటి ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై రికార్డు సొంతం చేసుకున్నారు. అయితే రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో మొదటిసారిగి వెల్లడించిన మంత్రి వర్గంలో సీనియర్ నేతగాఉమ్మడి పాలమూరు జిల్లా నుంచి జూపల్లి కృష్ణా రావుకు చోటు దక్కింది. పౌరసరఫరాల శాఖ మంత్రిగా జూపల్లి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. కొల్లాపూర్ అంటే జూపల్లి అనే స్థాయిలో తన సొంత క్యాడర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఒక సాధారణ బ్యాంక్ ఉద్యోగిగా తన కెరీర్ ప్రారంభించి రాజీకయంలో కాంగ్రెస్ పార్టీలోనే ఓనమాలుదిద్ది, తిరిగి సొంతగూటికి చేరి తెలం గాణ రాష్ట్ర మూడో అసెంబ్లీలో సివిల్‌సప్లై శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మరోసారి కొల్లాపూర్ ప్రజలకు సేవలందించేందుకు వస్తున్నారు.

# సైనికులకు అండగా నిలుద్దాం..

**వారి కుటుంబాలకు అండగా నిలువడం ప్రతిఒక్కరి బాధ్యత**

**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్**

**కలెక్టరేట్‌లో భారత సాయుధ దళాల పతాక దినోత్సవం**



మాజీ సైనికులు పోలీసులు ఎన్‌సిసి విద్యార్థులతో కలెక్టర్ రవినాయక్



సైనికులకు ఆర్థికసాయం అందజేస్తున్న కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 07 ప్రభాతవార్త :** దేశ రక్షణకు జీవితాలను సైతం త్యాగం చేసిన సైనికులకు వారి కుటుంబాలకు సహకారం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. ప్రాణాలను సైతం పణంగా పెట్టి దేశ రక్షణకు సరిహద్దులో కాపలా కాస్తున్న మన సైనికుల కృషి మరువలేనిదని అన్నారు. భారత సాయుధ దళాల పతాక దినోత్సవ సహాయ కార్యక్రమాన్ని తనవంతు సహాయంగా ఎన్‌సిసి కేడెట్లకు హుండీలో ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన వారి సైనిక కుటుంబాల సహాయార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 7న భారత సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కరు సైనిక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషమని అన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సులేమాన్, జూనియర్ అసిస్టెంట్ గంగాధర్, టైపిస్టు శ్రీధర్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి, బాలరాజు, లయన్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మన్ననలు పొందే విధంగా

# విధులు నిర్వర్తించాలి:ఎస్పీ యోగేష్ గౌతమ్



ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్పీ



పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు 07 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ గురువారం ఉదయం ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో రోజువారిగా నమోదవుతున్న ఫిర్యాదుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ ఇంప్లిమెంటేషన్ చేయాలని చెప్పారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ అత్యంత బాధ్యతాయుతమైన వ్యవస్థ అని ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని సూచంచారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. కోర్టులో నిందితులకు శిక్షలు పడేలా భౌతిక సాక్షంతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించాలని తెలిపారు. నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. దొంతగనాల నిర్మూలన కొరకు నిఘా ఏర్పాటు చేయాలని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక నేరాలను కట్టడి చేయడానికి సిసి టివి కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల తీసుకొచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రతా, భరోసా కల్పించే విధంగా పోలీస్ వ్యవస్థ ఉండాలని ప్రజలు ఎటువంటి సమాచారమైనా డయల్ 100 ద్వారా తెలుపవచ్చని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ డిసెంబర్ 30న ఉన్నందున కక్షిదారుల సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి సామరస్యంగా కేసులను పరిష్కరించుకునే విధంగా చూడాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కె. సత్యనారాయణ, సిఐ రామ్‌లాల్, ఎస్సై గోకరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన తిరుమలాపూర్ సర్పంచ్..



**చిన్నచింతకుంట, డిసెంబరు 07 ప్రభాతవార్త :** ఉమ్మడి మండల పరిధిలోని తిరుమలాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ పంతులు సత్యం గురువారం హైదరాబాద్‌లోని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సర్పంచ్‌ను పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కారు చీకట్లకు కారణాలేంటీ...?

**వనపర్తిలో అభివృద్ధి జరిగిన ప్రజల అసంతృప్తి**

**కొంప ముంచిన ఓ అధికారి పెత్తనం ?**

**నమ్మి అవకాశం ఇస్తే అధికార దుర్వినియోగం**

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** కర్ణుడి చావుకు కారణాలెన్నో అన్నట్లు వనపర్తిలో కారు ఓటమికి కారణాలు అనేకం అని పలువురు నేతలు, మేధావులు విశ్లేషిస్తున్నారు. ముఖ్యంగా వనపర్తిలో అభివృద్ధి జరిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం పై వ్యతిరేకత, కొందరు నమ్మిన నాయకులు నమ్మించి మోసం చేశారని మేధావులు, రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి 2014 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికి కేసీఆర్ తో ఉన్న సాన్నిహిత్యంతో ప్రణాళిక సంఘము ఉపాధ్యక్షుడిగా పదవి పొంది ఎన్ని అభివృద్ధి పనులు చేశారు. వనపర్తి జిల్లాతో పాటు, విద్య, వైద్య కళాశాలలు, సాగునీరు, మినీ ట్యాంక్ బండ్ సందరీకరణ చేశారు. కానీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పని చేసిన ఓ అధికారి పెత్తనం కొంపముంచింది. ఆయన బాష, వ్యవహార శైలి వల్ల ఉద్యోగుల్లో, మెజారిటీ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చోటు చేసుకున్నట్లు సమాచారం. ఇవన్నీ వనపర్తి మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి ఓటమికి ముఖ్య కారణంగా విశ్లేషిస్తున్నారు.

**నమ్మి అవకాశం ఇస్తే....?**

వ్యవసాయ కార్యాలయంలో పని చేసే ఓ అధికారికి ఓఎస్‌డిగా అవ కాశం ఇస్తే. అతను మాత్రం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. వనపర్తిలో ఉద్యోగులను, ఇతర వ్యక్తులపై దురుసుగా ప్రవర్తించినట్లు వార్తలు వస్తున్నాయి. కింది స్థాయి ఉద్యోగి నుంచి పై స్థాయి అధికారి వరకు తను ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడంతో నిరంజన్ రెడ్డికి ఓటు బ్యాంకు విషయంలో నష్టం జరిగినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

**నమ్మిన వ్యక్తులే మోసం చేశారు..**

వనపర్తి నియోజకవర్గంలో కారు ఓటమికి పలు కారణాలు ఉన్నాయి. వనపర్తి నియోజకవర్గంలో మాజి మంత్రి. నిరంజన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. కానీ ఎన్నికల్లో మాత్రం ఆయన నమ్మిన వ్యక్తులే గ్రామాలు, పట్టణాల్లో సహకరించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. వనపర్తి నియోజకవర్గంలోని పెద్దమందడి, పెబ్బేరు, శ్రీరంగాపురం, రేవల్లి తో పాటు, జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకత రావడంతో ఓటు బ్యాంకు తగ్గిందని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఏది ఎమైనప్పటికి గ్రామపంచాయతీ ఎన్నికల వరకు ఎంత వరకు పుంజుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## దడ పుట్టిస్తున్న గ్రామసింహాలు..!

- గ్రామాల్లో విచ్చలవిడిగా శునకాల స్వైరవిహారం
- వార్డుల్లో పిల్లలకు తప్పని ఇబ్బందులు
- జడ్చర్లలో సమస్య మరింత తీవ్రం..
- అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం కరువు



జడ్చర్ల గౌరిశంకర్ కాలనీలో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా గ్రామసింహాలు దడపుట్టిస్తున్నాయి. గల్లీలు, వార్డుల్లో కుక్కలు గుంపులుగా తిరుగుతుండడంతో స్థానికులు బెంబేలెత్తిపోతున్నారు. కుక్కలు అనగానే భయం పుట్టుకొస్తున్నది. గతంలో హైదరాబాద్‌లో ఓ చిన్నపిల్లవాడిని పొట్టనబెట్టుకున్న తెలిసిందే. అయినా మున్సిపల్, పంచాయతీ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరి స్తున్నారు. కేవలం పట్టణాల్లో కాదు గ్రామాల్లో శునకాల బెడదతో జనాలు ఇబ్బంది పడతున్నారు. జడ్చర్ల, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీల్లో సమస్యఅధికంగా ఉన్నట్లు స్థానికులు వాపోతున్నారు. పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపాలంటే జంకుతున్నారు..

- మిగతా2లో..

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



**పాన్‌గల్,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు సంపూర్ణ పారిశుద్ధ్యాన్ని పాటించాలని ప్రిన్సిపాల్ ప్రకాశం శెట్టి అన్నారు.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరణ మొత్తం శుభ్రం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి బోధన బోధ నేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జియంఆర్‌కు ఘన సన్మానం



**దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాత వార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి(జియంఆర్)ను కోయిల్‌సాగర్ కాంగ్రేస్ పార్టీ యూత్ నాయకుడు చందూ గౌడ్ గురువారం హైద్రాబాద్‌లో సన్మానించారు .ఎమ్మెల్యేగా గెలిచినందుకు ఎమ్మెల్యేకు చందూగౌడ్ ఈ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకుశాలువాతో సత్కరించి పూలబొకేనుఅందజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీయూత్ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు మైనార్టీ నాయకుల సన్మానం:** దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి(జియంఆర్)ను దేవరకద్ర మండల మైనార్టీ నాయకులు గురువారం హైద్రాబాద్‌లో సన్మానించారు.ఎమ్మెల్యేగా గెలిచినందుకు ఎమ్మెల్యేకు వారు ఈ సన్మానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాతో సత్కరించి పూలబొకేను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండలం మాజీకోఆప్షన్ సభ్యుడు ఫారూఖ్అలి, మైనార్టీ నాయకులు జమీల్, గౌస్, ఇనాయత్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 7,ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో జరిగిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల కుటుంబాలలో జరిగిన వివాహ వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పాల్గొని వధువరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగానాయకులను,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు.వారి యోగక్షేమాలు తెలుసుకొని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని మీకుఅండగా ఉంటానని అన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ



**గద్వాల ప్రతినిధి డిసెంబర్ 7 ప్రభాతవార్త:** గద్వాల మండల పరిధిలోని కొండపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ నల్లన్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితమ్మ హాజరైన్నారు.

## వివాహ వేడుకల్లో కాటం ప్రదీప్‌గౌడ్

**దేవరకద్ర,డిసెంబరు 7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో గురువారం జరిగిన పలు వివాహవేడుకల్లో దేవరకద్రకు చెందిన మండల బీఆర్ఎస్ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశిర్వదించారు.ఈ కార్యక్రమంలో క్రాంతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



బాధితుడిని పరామర్శింస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం అడవిఅజిలాపూర్ మాజీ సర్పంచ్ భర్త,బీఆర్ఎస్ నాయకుడు మహిబూబ్అలిని గురువారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు.గత నెలలో అడవిఅజిలాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిబూబ్ అలి గాయపడ్డారు.దీంతో ఆయనను మహబూబ్‌నగర్‌లోని నేహాశైన్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ఆల ఆ ఆసుపత్రికి వెళ్ళి బాధితుడు మహిబూబ్అలిని పరామర్శించారు.మెరుగైనవైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈకార్యక్రమంలోయంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్ యాదవ్,బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డియో పల్మనరీ రీససిటేషన్ అవగాహన కార్యక్రమం

**గద్వాల ప్రతినిధి డిసెంబర్7 ప్రభాతవార్త:** పదవ బెటాలియన్‌లో కమాండెంట్ ఎన్‌వి సాంబయ్య ఆధ్వర్యంలో కార్డియో పల్మనరీ రీససిటేషన్ ఎలా చేయాలి. ఎవరికి చేయాలి, ఎప్పుడు చేయాలి అనే దాని పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా.రవి శంకర్ యూనిట్ హాస్పిటల్ 10వ బెటాలియన్ వారు ఈ అత్యవసర పరిస్థితులలో ఒక వ్యక్తి యొక్క శ్వాస లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు వారిని సిపిఆర్ పద్ధతి ఏ విధంగా చేయాలనే దానిపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఅనిల్ కుమార్, నాగభూషణం, రిజర్వు ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, రాజారావు, శ్రీధర్, గోపాల్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# పాలమూరు ప్రజల కల నెరవేరింది



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**బిజినేపల్లి, డిసెంబరు 07 ప్రభాతవార్త:** సీఎం రేవంత్‌రెడ్డి అయిన తరువాత తాము ఏం చేస్తాని చెప్పారో అదే చేశారని జడ్పీటిసి తూమ్ హరిచరణ్‌రెడ్డి, కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి గురువారం ప్రమాణ స్వీకారం చేయటం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగనమోని తిరుపతయ్య, మిద్దెరాములు, మస్కూరి బంగారయ్య, అవంతి శంకర్ హర్షం వ్యక్తం చేవారు. ప్రగతి భవన్ ఇకపై ప్రజాభవన్‌గా మారబోతోందని అక్కడ ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చెప్పటం సంతోషకరమైన విషయమన్నారు. ఆరు గ్యారంటీల విషయంలోనూ మాట నిలుపుకోవడంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో తెలంగాణలో ప్రజాప్రభుత్వం కొలువుదీరిందన్నారు. బానిసత్వపు సంకెళ్లు బద్దలయ్యాయని ఇక తెలంగాణ ప్రజలు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటారన్నారు. భవిష్యత్తులో సామాజిక న్యాయం,సమాన అభివృద్ధితో,తెలంగాణ ఉజ్వలంగా వెలుగుతుందన్నారు. పేదల ముఖాల్లో వెలుగులు వెల్లివిరుస్తాయని, త్వరలోనే తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి కావడంతో పాలమూరు ప్రజల కల నెరవేరిందని భవిష్యత్తులో ప్రపంచపటంలో పాలమూరు జిల్లా కీర్తి దశదిశల మారుమోగనుందని అన్నారు. మంత్రిగా జూపల్లి కృష్ణారావుకు అవకాశం ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.హర్షం ప్రకటించినవారిలోఅమృత్‌రెడ్డి, మలిశెట్టి వెంకటస్వామి, డా. తిరుమల్, చిక్కంద్ర రాములు, జయకృష్ణగౌడ్, హరీశ్వర్‌రెడ్డి, కత్తి ఈశ్వర్,గోవిందనాయక్,సందడిరవిందర్‌రెడ్డి తదితరులున్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్కు అందజేత



బీమా చెక్కును అందజేస్తున్న యుబిఐ బ్యాంకు మేనేజర్ సాయికిరణ్

**బిజినేపల్లి, డిసెంబరు 07 ప్రభాతవార్త:** పాలెం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా చేసిన చ్చిపాగ వెంకటయ్య అకాల మృతి చెందడంతో బాధిత కుటుంబానికి భీమా చెక్కును గురువారం అందించారు. 2 లక్షల భీమా చెక్కును మృతుడి అన్న చిన్నపాగ చెన్నయ్యకు బ్రాంచ్ మేనేజర్ సాయికిరణ్ అందజేశారు. యూబిఐ బ్యాంక్‌లో ఖాతాదారులైన ప్రతి ఒక్కరు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు తప్పకుండా చేసుకోవాలని సూచించారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా దూరమైనప్పుడు ఇంటిల్లిపాది ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఆదాయం కోల్పోయి కష్టాల్లో పడాల్సి వస్తుందని కావున ప్రతి ఒక్కరూ లైఫ్ ఇన్సూరెన్స్ ఉంటే కొంత వరకైనా ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడవచ్చని చెప్పారు. అయితే చాలా మంది ఇన్సూరెన్స్ ప్రీమియం ఎక్కువగా ఉంటుందన్న కారణంతో వెనుకడుగు వేస్తుంటారని, ఈ క్రమంలో సామాన్యులకు సైతం తక్కువ అందుబాటులోఉండాలని తక్కువ ప్రీమియంతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి భీమా యోజనను తీసుకొచ్చిందని తెలిపారు. 2015 లో అందుబాటులోకి తీసుకొచ్చిన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా పాలసీ తీసుకున్న వ్యక్తి మరణించిన సందర్భంలో రూ.2 లక్షల ఇన్సూరెన్స్ సొమ్ము అందుతుందని వివరించారు. చెక్కు అందించిన వారిలో బ్యాంకు సిబ్బందివెంకటేష్‌నాయక్, స్రవంతి,శిరీష, జాహ్నవి తదితరులు ఉన్నారు.

# బస్సులో ప్రయాణికుడికి గుండెపోటు

- ప్రయాణికుని కాపాడిన వైద్యురాలు




బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకునికి సిపిఆర్ చేయుస్తున్న పల్లె వైద్యురాలు డాక్టర్ నందిని

**ఉప్పునుంతల, డిసెంబరు 7 ప్రభాతవార్త:** పల్లె దవఖానలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో తోటి ప్రయాణీకునికి గుండెపోటు రావడంతో స్పందించిన పల్లె వైద్యాధికారిణి డాక్టర్ మాధవరం నందిని స్పందించి గుండెపోటుకు గురైన ప్రయాణీకునికి తోడ్పాటు అందించి ప్రాణాలను కాపాడిన వైనం చోటు చేసుకుంది. ఉప్పునుంతల మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన మాధవరం నందిని అనే వైద్యురాలు ఉప్పునుంతల మండలంలో పల్లె వైద్యాధికారులుగా పని చేస్తుంది. డాక్టర్ మాధవరం నందిని అచ్చంపేట డిపోకు చెందిన ఆర్టీసి బస్సులో అచ్చంపేట నుంచి తెల్కపల్లి మార్గంలో వెళ్తుండగా బల్మూరు మండలం మహదేవపూర్ స్టేషన్ సమీపంలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకునికి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో గమనించిన పల్లె వైద్యురాలు మాధవరం నందిని సిపిఆర్ చేశారు.దీంతో ప్రయాణికునికి బస్సులో ప్రయాణిస్తున్న వైద్యురాలు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడడంతో బాధితునితో పాటుబస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు వైద్యురాలికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆమె జాగ్రత్తలు పాటించకపోతే ప్రాణాలు పోయేవి కదా ప్రాణాలు కాపాడడం ఎంత సాహసమైన నిర్ణయం అని ప్రతి ఒక్కరు ఆమెను అభినందిస్తూ ఇలాంటి వైద్యురాలు తమ ప్రాంతాల్లో పనిచేస్తే బాగుంటుంది కదా అని పలువురు కొనియాడారు.

# ఆరుగ్యారంటీల అమలుపై హర్షం



ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలుసుకున్న కాంగ్రెస్ నాయకులు

**కొత్తకోట,డిసెంబర్7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాల అమలు పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేయగానే ఆ హెూదా లో తొలి సంతకం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం.అని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు.గురువారం హైదరాబాద్ లోని జీఎంఆర్ నివాసంలో కొత్తకోట మండల కాంగ్రెస్ నాయకులు కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జీఎంఆర్ పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500 చొప్పున సహాయం.కొత్త రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి గ్యాస్ సిలిండర్ రూ.500 లకే ఇవ్వనున్నదని తెలిపారు.ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తుందని.గృహ జ్యోతి పథకం కింద ఇండ్లకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా,రైతు భరోసా పథకం కింద రైతులకు కౌలు రైతులకు ఎకరానికి ప్రతి ఏటా రూ.15000 చొప్పున వ్యవసాయ కూలీలకు 12000 చొప్పున ఆర్థిక సహాయం వరి పంటకు క్వింటాలకు 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కిందలేని పేదవారికి ఇంటి స్థలం,రూ5 లక్షలఆర్థిక సహాయం. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తుందని చేయూత పథకం కింద ప్రతి పెన్షన్ దారునికి రూ.4 వేల పెన్షన్.రూ 10 లక్షల ఆరోగ్యశ్రీ భీమా వర్తింప చేయడం.యువ వికాస పథకం కింద విద్యా భరోసా కింద విద్యార్థులకు పైసా చదువులకు రూ.లక్షలు.ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో ఈ గ్యారెంటీ పథకాల అమలు పై తొలి సంతకం చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి హర్షం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో పిప్రశాంత్,వేముల శ్రీనివాస్‌రెడ్డి,పి కృష్ణారెడ్డి,గొల్లబాబు,మోహన్‌రెడ్డి,గిన్నె శ్రీనివాస్‌రెడ్డి,గంగు బాల్‌రెడ్డి,రామ్లాల్ నాయక్,మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

- తెలంగాణ మత్స్య సంఘం రాష్ట్ర యువ కార్యదర్శి దర్గేష్



ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్న మత్స్యకార్మికులు

**వీపనగండ్ల,డిసెంబర్7,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఏకైక కులం మొత్తం బీసీ జనాభాలో 13 శాతం, 15 శాతం కలిగిన ఏకైక కులం నుండి ఎన్నికైన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం నుండి 17 వేల పై చిలుకు ఓట్ల మెజార్టీతో వాకిటీ శ్రీహరికి తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ మత్స్య శాఖ రాష్ట్ర నాయకులు బలమోని దర్గేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులానికి 3 ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి వవారు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే భవిష్యత్తులో కూడా మా జాతి కాంగ్రెస్ పార్టీకి వెన్నంట ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గెలుపులో ముదిరాజ్ జాతి బిడ్డలు కీలకంగా పని చేశారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ముదిరాజ్ జాతి నుండి ఈ రష్టంలో గెలిచిన ఒక ఒక్క ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ కార్యదర్శి గుంటి మహేశ్వరి,సభ్యులు కోల గారి కృష్ణయ్య,మేకల శ్రీనివాసులు, బలమోని రవి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దడ పుట్టిస్తున్న గ్రామసింహాలు..

(మొదటి పేజీ తరువాయి)



జడ్చర్ల మున్సిపాలిటీ గౌరిశంకర్ కాలనీలో కుక్కల స్వైరవిహారం చేస్తున్న దృశ్యం

ఏదైనా వస్తువులు తీసుకురావడానికి చిన్నపిల్లలను కిరాణం దుకాణాలకు పంపడానికి కూడా భయపడుతున్నారు. ఇప్పటికే చాలా మార్లు కుక్కలు కరిచిన ఘటనలు లేకపోలేదు. అయితే చాలా వరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు జరగలేదు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల ద్వారా తెలుస్తున్నది. మున్సిపల్ అధికారులు పలు మార్లు అవగాహన కల్పించినా గ్రామాల్లో అంత ప్రభావం కనిపించట్లేదని చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుని కుక్కల బెడదను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. కుక్కలకు తోడు పందుల స్వైర విహారం చేస్తుండడంతో గుంపులుగా ఏర్పడి పాఠశాల పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఏదైనా ప్రమాదం జరిగాక మేల్కొనే బదులు ముందుస్తుగా అధికారులను చర్యలు తీసుకొని కుక్కలను పట్టణం నుంచి తరలించాలని జడ్చర్ల ప్రజలు మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**ఉప్పునుంతల, డిసెంబరు7 ప్రభాతవార్త:** ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావు, సంఘ సీఈఓ రవింద్రరాజులు ఉప్పునుంతల క్లస్టర్ పరిధిలో ఉప్పునుంతల, కంసాన్‌పల్లి, తిరుమలాపూర్, తాడూరు, ఉప్పరిపల్లి, మర్రిపల్లి 2, మొలగర సెక్టార్ పరిధిలో మొలగర, లక్ష్మాపూర్, పెద్దాపూర్, మామిళ్లపల్లి, సదగోడు, దాసర్లపల్లి, రాజానగరం 3, కొరటికల్ సెక్టార్ పరిధిలో వెల్టూర్, కొరటికల్, లత్తిపూర్, తిప్పాపూర్, విఘ్నేష్‌పూర్, పెనిమిళ్ల, రాయిచేడ్, పిరట్వాన్‌పల్లి, అయ్యవారిపల్లి గ్రామాల్లో విక్రయాలు జరుగుతాయని రైతులు గమనించి కేటాయించిన కేంద్రాలకు రైతులకు అందుబాటులో ఉన్న కేంద్రాల వద్దకు వరి ధాన్యాన్ని తీసుకురావాలని వారు సూచించారు.

## రూ.3309 ధర పలికిన ధాన్యం

**దేవరకద్ర,డిసెంబరు7 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయమార్కెట్ యార్డుకు గురువారం రైతులు 6 క్వింటాళ్ళ శ్రీరామ గోల్డ్ ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా క్వింటాలుకు రూ.3309 ధర పలికింది. అతి తక్కువగా కూడ ధర పలికింది.అలాగే రైతులు 337 కింటాళ్ళ సోన ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాలుకు రూ.3185 ధర పలికింది. అలాగే అతి తక్కువగా 2853ధర పలికింది. అలాగే 24 కింటాళ్ళ హంసధాన్యాన్ని రైతులు తీసుకవచ్చారు.వీటికి అతిఎక్కువగా రూ.2043 ధర పలికింది. అతితక్కువగా 1947 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**నారాయణపేట ప్రతినిధి, డిసెంబరు7 ప్రభాతవార్త :** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికల్లుగీత కార్మికశాఖ రాష్ట్ర ఛైర్మన్ నాగరాజుగౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్, అమరచింత మున్సిపాలిటీ అధ్యక్షులు ఎస్ఎం అరుణ్‌కుమార్, కేశవ్ యాదవ్‌లు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. అలాగే ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా శుభాకాంక్షలు తెలపడంతో పాటు రాష్ట్ర మంత్రివర్గంలో వాకిటి శ్రీహరికి సముచిత స్థానం అవకాశం కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు పలకలు అందజేత



పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు పలకలు అందజేస్తున్న దృశ్యం

**లింగాల, డిసెంబరు7 ప్రభాతవార్త:** కోమటికుంట పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు, అంగన్‌వాడి చిన్నారులకు పలకలు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు అంజిలాల్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కోమటికుంట గ్రామానికి చెందిన ప్రసాద్ కుమారుడు కియాన్స్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాలలో చదువుతున్న ఒకటవ తరగతి, అంగన్‌వాడి చిన్నారులకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులువిజయ్,అంగన్‌వాడిటీచర్‌సువర్ణ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఉండవెల్లి, డిసెంబరు7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన బస్సాపురం నాగన్న కుమారుడు సూర్యప్రకాష్ అకాల మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వారి ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## అభిమన్యుడి ఆర్థిక సాయం



పెండ్లికూతురుకు రూ.10వేల ఆర్థికసాయం అందజేస్తున్న అభిమన్యు యువసేన సభ్యులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** రాజాపూర్ మండలం కుచ్చర్‌కల్ గ్రామానికి చెందిన ముల్గరి మధుసూదన్‌రెడ్డి కూతురు నిచల వివాహానికి బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు.గురువారం అభిమన్యు యువసేన సభ్యులు పెండ్లి కూతురు ఇంటికి వెళ్లి డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో యువసేన గౌరవాధ్యక్షుడు గంగాపూర్ వెంకటయ్య గౌడ్, మనోహర్‌రెడ్డి, నర్సింహులు, కరుణాకర్,జక్కా శ్రీశైలం, బ్యాగరి వెంకటయ్య,చెన్నయ్య, హరిగౌడ్, రవి, రజనీకాంత్,శరత్,కటికె శివ,పాల్గొన్నారు.ఇదిలా ఉండగారాజాపూర్ మండలంలోని నర్సింహతండా గ్రామపంచాయతీలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మొగిలి జంగమ్మ(65) అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న అభిమన్యురెడ్డి బాధిత కుటుంబానికి తన ప్రగాఢసానుభూతి ప్రకటించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి మహిపాల్, వార్డు సభ్యులు లక్ష్మయ్య,యాదయ్య,లక్ష్మీనారాయణ,చెన్నకేశవులు,వెంకట్రావు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ఉండవెల్లి, డిసెంబరు7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కంచుపాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి జయరాం కొడుకు రవిరెడ్డి గురువారం గృహప్రవేశం చేశారు. వీరి ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# వంటిమామిడి మార్కెట్ కమిటీ పాలకవర్గం రాజీనామా

**ములుగు, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో వంటిమామిడి కూరగాయల మార్కెట్‌ను ఎంతో అభివృద్ధి చేశామని మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ పేర్కొన్నారు. గురువారం మార్కెట్ కమిటీ పాలకవర్గంతో కలిసి రాజీనామా చేసి మార్కెట్ కమిటీ అధికారికి రాజీనామా పత్రాన్ని అందజేశారు. అనంతరం జహంగీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత తన బాల్య మిత్రుడు కెసిఆర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని తనకు అప్పగించారని తెలిపారు. మార్కెట్‌లో అభివృద్ధి చేసి పెద్ద మార్కెట్‌గా మార్చాలనే ఉద్దేశంతో 70 ఎకరాలలో రూ.100 కోట్ల నిధులతో నిర్మించినట్లు తెలిపారు. గతంలో కాంగ్రెస్ హయాంలో మార్కెట్ ఆదాయం రూ.60 లక్షలు ఉంటే కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక సంవత్సరానికి రూ.2 కోట్లకు పైగా వచ్చే విధంగా మార్కెట్‌ను అభివృద్ధి చేశామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తక్కువ పర్సంటేజీలలో తీసుకునే విధంగా మార్కెట్ చర్యలు చేపట్టి రైతులకు లాభాలను అందించామన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, రైతులకు మేలు చేసేవిధంగా చూడాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులకు ఎవరు అన్యాయం చేసినా రైతుల పక్షాన పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంటుందన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ కోడూరు భూపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఏనుగు బాపురెడ్డి, నిమ్మకాయల గణేష్, తిరుపతినాయక్, రాందాస్‌గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ అధికారికి రాజీనామా పత్రం అందజేస్తున్న జహంగీర్



సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## పొన్నం ప్రమాణ స్వీకారం.. కాంగ్రెస్ నేతల సంబరాలు

**హుస్నాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త :** హుస్నాబాద్ శాసన సభ్యుడిగా గెలుపొందిన పొన్నం ప్రభాకర్‌గౌడ్ గురువారం హైదరాబాద్ లోని ఎల్‌బి స్టేడియంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతోపాటు ప్రజలు అంబేద్కర్ చౌరస్తా లో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బాణసంచాలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, నాయకులు వెన్న రాజు, పోశెట్టి, రాధ, చంద్రయ్య, సాంబరాజు, కుమార్, శ్రీధర్, శ్రీకాంత్ రెడ్డి, బూరుగు సతీష్, పెంద్రాల దామోదర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి పంచాయతి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి



నిరసన తెలుపుతున్న సిపిఐ సభ్యులు

**చేర్యాల, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండలంలోని పోతిరెడ్డి పల్లి గ్రామ పంచాయతి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతి ఎదుట పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 2017 సంవత్సరానికి సంబంధించిన ఇంటి, నల్ల పన్నులు ప్రజల నుండి వసూలు చేసి పంచాయతీలో జమచేయకుండా సొంతానికి వాడుకుందని, ఇప్పటికీ జమచేయ లేదన్నారు. ఈ విషయంపై సంబంధిత మండలధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని చెప్పారు. ఇలాంటి అవినీతి అధికారులపై జిల్లా అధికారులు చర్యలు చేపట్టకపోతే గ్రామ ప్రజలు ఏకమై పాలకవర్గాన్ని పంచాయతీలో నిర్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాడబోయిన మల్లయ్య, పోరెడ్డి అశోక్, చిలుకల బాల్రెడ్డి, కత్తుల నరసింహారెడ్డి, చింతల కొండయ్య, పోరెడ్డి తిరుపతి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సునీతారెడ్డిని కలిసిన మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు



ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ జెడ్పీటీసీ ఆంజనేయులు

**వెల్దుర్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మాజీ జెడ్పీటీసీ ఆముద ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు శేఖగౌడ్ గురువారం నర్సాపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన సునీతాలక్ష్మారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ తో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడం శుభసూచకమన్నారు. ఫొటో4: ప్రహరీ గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్న దృశ్యం

## ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభం



ప్రహరీ గోడ నిర్మాణ పనులు కొనసాగుతున్న దృశ్యం

**వెల్దుర్తి, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బస్టాండ్‌కు ప్రహరీగోడ కావాలని ప్రజలు కోరగా నిధులు మంజూరయ్యాయి. గురువారం సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ ప్రహరీ గోడ నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులు ఇలాగే త్వరగా పూర్తి కావాలని కోరారు.

## ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో అబ్దుల్లాకు సిల్వర్ మెడల్



సిల్వర్ మెడల్‌తో మెదక్ పట్టణానికి చెందిన అబ్దుల్లా

**మెదక్ మున్సిపాలిటీ, డిసెంబర్7 ప్రభాతవార్త:** 67వ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ కరాటే పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన అబ్దుల్లా సిల్వర్ మెడల్ సాధించినట్లు రెన్‌జూకీ షోటోకాన్ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ నగేష్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ ఈ నెల 6, 7వ తేదీల్లో నల్గొండ పట్టణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో మెదక్ పట్టణానికి చెందిన అబ్దుల్లా వెండి పతకం సాధించినట్లు వారు తెలిపారు. ఈ పోటీలకు హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్లగొండ, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్ నుండి సుమారుగా 400 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వారు తెలిపారు. అబ్దుల్లా అండర్-17 విభాగంలో సిల్వర్ మెడల్‌ను సాధించినట్లు వారు తెలిపారు. మెడల్ సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులు, మెదక్ పట్టణ ప్రజలు అభినందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ దినకర్, విద్యాసగర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : సర్పంచ్

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గ అభివృద్ధి మైనంపల్లి రోహిత్‌తోనే సాధ్యపడుతుందని పట్టణ సర్పంచి రాజిరెడ్డి అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై, అలాగే రోహిత్‌పై నమ్మకం ఉంచి గెలిపించినందుకు ఆయన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటారన్నారు. రాజకీయాల్లోకి రాక ముందు నుంచే స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేశారని, ఇప్పుడు ప్రజలు ఎమ్మెల్యేగా పదవి కట్టబెట్టడంతో అభివృద్ధి పరిగెత్తడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి శ్రీమన్‌రెడ్డి, మైనంపల్లి రంగారావు, గంగా నరేందర్, కోడూరి రమేష్ గౌడ్ తదితరులున్నారు.



జిల్లా వ్యవసాయాధికారికి రాజీనామా పత్రం అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

## రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ రాజీనామా

**మర్కుక్, డిసెంబర్ 7 (ప్రభాతవార్త):** బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు మండల కో-ఆర్డినేటర్‌గా రైతులకు సేవలు చేసిన చంద్రశేఖర్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కాకపోవడంతో పదవికి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్, రైతుబంధు జిల్లా కో-ఆర్డినేటర్ నాగిరెడ్డిలకు అందజేసినట్లు తెలిపారు. అధికారంలోఉన్నా లేకపోయినా రైతుల పక్షాన పనిచేస్తామని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా రైతులకోసం ముందుండి పోరాడుతామని పేర్కొన్నారు.

## ఘనంగా పోచమ్మ నాగులు ఆలయ 3వ వార్షికోత్సవం



ధన్వార్ పోచమ్మ నాగులు ఆలయాన్ని దర్శించుకుంటున్న నారాయణఖేడ్ మాజీ మహారెడ్డి భూపాల్‌రెడ్డి

**మనూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని ధన్వార్ గ్రామంలోని పోచమ్మ నాగులు ఆలయ 3వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఆలయానికి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దర్శించుకున్నారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాద లతో ఆలయ కమిటీ బాధ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ సలీం, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకటరావు పాటిల్, గ్రామ సర్పంచ్ సిద్దేశ్వర్, ఉసికరపల్లి సర్పంచ్ రాజు పాటిల్, గ్రామ పార్టీ అధ్యక్షులు కాశీనాథ్‌రావు,మైనార్టీ అధ్యక్షులు హైమద్, నాయకులు కిషన్‌రావు పాటిల్, నర్సారెడ్డి, జీవన్‌రావు, అంజిరెడ్డి, సిహెచ్ విశ్వనాథం, సిహెచ్ దశరథం, ఏక్‌నాథ్‌రావు, గులాం హుస్సేన్ పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తెలు, మెట్టెల పంపిణీ

మర్కుక్, డిసెంబర్ 7 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన పండి సత్యలక్ష్మి కూతురు సుచిత్ర వివాహానికి బిఆర్ఎస్ మండల బిసిసెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ గురువారం పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ నావంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్ల మహేష్, నాయకులు చెక్కల రాములు, చెక్కల నర్సింలు, కరుణాకర్, గందాలా రాములు, మహేష్ తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఆర్‌డిఓ

**కంది, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండలంలోని కలివేముల గ్రామం లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం డిఆర్‌డిఓ సూర్యా రావు సందర్శించారు. ఈ సందర్భంగా మండల ఏపిఎం సమతాను కొను గోళ్ల విషయంపై పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. 25 మంది రైతుల నుంచి 1987 బస్తాల ధాన్యం కొనుగోలు చేశామని ఏపిఎం డిఆర్ డిఓకు తెలిపారు. కార్యక్రమంలో సిసి లక్ష్మీనారాయణ, విఓఏ మల్లేశ్వరి, విఓ ఓబిలు తదితరులు పాల్గొన్నారు.



కలివేములలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డిఆర్‌డిఓ

## ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, నవంబర్ 7, ప్రభాతవార్త:** పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతన దేవాలయాల నిర్మాణాలతోపాటు పూరాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో నూతనంగా పునర్నించిన ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాల్లో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి దంపతులు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమాలతో పాటు ధ్వజస్తంభం, సుబ్రమణ్యస్వామి, నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో నూతన దేవాలయాల నిర్మాణాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతత కోసం ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పటాన్‌చెరు మండలం బచ్చుగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, గ్రామ సర్పంచి సుమతి రామచందర్, స్థానిక ప్రజాప్రతినిధుల, మాజీ కార్పోరేటర్ సపానదేవ్, సీనియర్ నాయకులు దశరథ్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఆలయ కమిటీల ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఖాజాపూర్‌తండాలో విగ్రహావిష్కరణ

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:**



విగ్రహ ఆవిష్కరణ చేస్తున్న పట్టణ సర్పంచి రాజారెడ్డి

మండల పరిధి ఖాజాపూర్ తండాకు చెందిన మాజీ సర్పంచి ప్రియా నాయక్ భర్త బాలకిషన్ నాయక్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మృతి చెందగా తండా వాసులు బాలకిషన్ నాయక్ జ్ఞాపకార్థం గ్రామ శివారులో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గురువారం విగ్రహ ఆవిష్కరణలో పట్టణ సర్పంచి రాజిరెడ్డి, మాజీ సర్పంచి ప్రియానాయక్, రామకిష్టయ్య, బిక్షపతి,జీవన్,స్వామి, రాజాసింగ్‌లు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లతోనే దళితుల అభివృద్ధి

### -అంబేద్కర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీలకు పొందుపర్చిన రిజర్వేషన్లతోనే దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం రాత్రి అంబేద్కర్ 67వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని దత్తగిరి కాలనీలోని అంబేద్కర్ భవన్‌లో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలితంగానే తాను గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా, నేడు శాసన సభ్యుడిగా సేవలందిస్తున్నానన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపకులు మొగులయ్య గౌతమ్, రామ్‌చందర్ భీంవంశీ, అధ్యక్షులు ధన్నూరి శ్రీనివాస్, కార్యదర్శి రవికిరణ్, వైద్యులు సీతారామరాజు, సభ్యులు కె బిచ్చయ్య, ముకుంద్, డి విఠల్, బిచ్చయ్య, కిష్టయ్య, జి అనంతరావు, అశోక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 7.ప్రభాతవార్త:** తెలంగాణా రెండవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని గురువారం హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇచార్జీ,టిపిసిసి ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈమేరకు హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణా రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన అనంతరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ,టిపిసిసి ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయాంలో తెలంగాణా లో మరింతగా అభివృద్ది జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నా ఆశాబావం ఆయన వ్యక్తం చేశారు.ఈ మేరకు తెలంగాణా రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆవుల రాజిరెడ్డి తన సంతోసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతా : ఎమ్మెల్యే



వనదుర్గామాతను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**పాపన్నపేట, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. గురువారం ఏడుపాయల వనదుర్గా భవాని మాతను తండ్రి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావుతో కలిసి రోహిత్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను అర్చకులు, ఈఓ మోహన్‌రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ తనను ఆశ్వీరించి శాసనసభ తలుపులు తట్టేలా చేసిన ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల కో-ఆప్షన్ సభ్యులు గౌస్, జిల్లా నాయకులు శెట్టి శ్రీకాంతప్ప, ప్రశాంత్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రాము, ఆకుల శ్రీనివాస్, మౌనిక రాజు, నాయకులు గణేష్, భూమయ్య, సతీష్, శ్రీధర్, వెంకటేశ్వర్‌రెడ్డి, త్యార్ల రమేష్ గుప్తా, మల్లప్ప, శ్రీనివాస్, నరేందర్ గౌడ్, సత్యాగౌడ్, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గంలో పెరిగిన బిజెపి బలం

### ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్

**నర్సాపూర్, డిసెంబర్ 7,ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజకవర్గంలో బిజెపి బలం పెరిగిందని దీంతో ఈ ఎన్నికల్లో ప్రజలు రుజువు చేశారని బిజెపి పార్టీ ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ అన్నారు గురువారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గంలో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో జరిగిన ఎన్నికలతో పోల్చి చూస్తే బిజెపి ఎంతో బలం పెరిగిందన్నారు. గ్రామాల్లోని యువకులు మరింతగా ఆకర్షితులై బిజెపి పార్టీకి మద్దతు పలికారని తెలిపారు. ఇదే స్ఫూర్తిలో నర్సాపూర్ బిజెపి నాయకులందరు కలిసి కట్టుగా పని చేసి వచ్చే ఎన్నికల నాటికి బిజెపి సత్తా చాటి నర్సాపూర్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుచుకోవడానికి మరింతగా కృషి చేస్తామని ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి రమేశ్‌గౌడ్ వెల్లడించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, నవంబర్ 7,ప్రభాతవార్త:** నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఈ సతీష్ గురువారం తెలిపారు. 130 కేవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల కారణంగా సూరారం, ధర్మల్లి, మడూర్, శాలీపేట పరిధిలోని గ్రామాలు, చిన్నశంకరంపేట పట్టణ పారిశ్రామిక వాడలో మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందని, రైతులు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## సిఎం ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన నాయకులు

**బెజ్జంకి, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** హైదారాబాద్ ఎల్బీ స్టేడియంలో గురువారం రాష్ట్ర నూతన సిఎంగా రేవంత్‌రెడ్డి, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీశ్రేణులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పార్టీ శ్రేణులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, మాంకాళి ప్రవీణ్, చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, శరత్, మానాల రవి, వెంకటేశ్వరరావు, కత్తి రమేష్, జహంగీర్, అనిల్ తదితరులు ఉన్నారు.



సిఎం ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

## గొట్టిముక్కుల గ్రామ శివారులో చిరుత సంచారం

### -చిరుతపులి దాడిలో లేగదూడ మృతి

**పెద్దశంకరంపేట, డిసెంబర్7 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొట్టిముక్కుల గ్రామ శివారులో చిరుతపులి సంచరిస్తుండటంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు. గ్రామానికి చెందిన తోట యాదయ్య తన పంట పొలంలో పశువులను కట్టివేయగా బుధవారం అర్ధరాత్రి చిరుతపులి లేగదూడ పై దాడి చేయడంతో మృతి చెందిందన్నారు. విషయం తెలుసుకున్న వెంటనే పెద్దశంకరంపేట అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి వికాస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ప్రదేశంలో చిరుత పాదముద్రలు ఉన్నట్లు గుర్తించామని వారు తెలిపారు. ఇక్కడి ప్రాంత ప్రజలు అటవీ ప్రాంతంలో ఎవరూ తిరగవద్దని, జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామంలో చాటింపు వేయించాలని సర్పంచికి ఎఫ్ఆర్‌వో వికాస్ సూచించారు. సాయంత్రం, రాత్రివేళల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఆయన వెంట అటవీ శాఖ సెక్షన్ అధికారి నర్సింలు, బీట్ అధికారి ప్రవీణ్, సర్పంచి ఉదయశ్రీ సూర్యప్రకాష్, రైతులు, గ్రామస్థులు ఉన్నారు.

## హత్య కేసులో నిందితుడి రిమాండ్

**జహీరాబాద్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** ఈ నెల 5వ తారీఖు అర్ధరాత్రి మున్సిపాలిటి పరిధిలోని రంజోల్ గ్రామంలో గ్రామానికి చెందిన ఎరుకలి కెంపుల జర్నప్పను హత్యచేసిన నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సిఐ బి రాజు తెలిపారు. సిఐ రాజు కథనం ప్రకారం... రంజోల్ గ్రామానికి చెందిన ఎరుకలి కెంపుల జర్నప్ప (రంజోల్ పాలిటెక్నిక్‌లో వాచ్‌మెన్)ను అదే గ్రామానికి చెందిన ఎరుకల శ్రీకాంత్ పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని గ్రామ శివారులోని పాలిటెక్నిక్‌కు వెళుతున్న క్రమంలో శ్రీకాంత్ జర్నప్పను తలపై కట్టెతో దాడి చేయగా జర్నప్ప అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. మృతుని భార్య ఎరుకలి నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేయగా గురువారం నిందితుడు శ్రీకాంత్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు సిఐ పేర్కొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీగురుపీఠం శిలాన్యాస మహోత్సవ వేడుకలు

**శివ్వంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** ఆధ్యాత్మికతకు మరో కేంద్ర బిందువుగా మారబోతున్న శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్మించనున్న దత్తాత్రేయ స్వామి, షిర్డీ సాయిబాబా మందిర నిర్మాణానికి గుంటూరు శ్రీ విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ కర కమలములతో గురువారం అత్యంత వైభవంగా శిలాన్యాస కార్యక్రమం జరిగింది. అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శిలాన్యాస క్రతువు, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు విశ్వంజీ విశ్వయోగి మహారాజ్ స్వామీజికి పాదపూజ చేయడం జరిగింది.

**శిలాన్యాస మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు..**

శ్రీ గురుపీఠం శిలాన్యాస మహోత్సవ వేడుకలకు గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, తాజా మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, బగళాముఖి శక్తిపీఠం స్థల ధాతలు పబ్బా రమేష్‌గుప్త దంపతులు, ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, తహశీల్దార్ శ్రీనివాసచారి, ఎంపీడీవో భారతి, స్థానిక సర్పంచి స్వరాజ్యలక్ష్మీ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పాల్గొన్న ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి**



శిలాన్యాసం కార్యక్రమంలో పాల్గొన్న విశ్వయోగి విశ్వంజీ మహారాజ్

# సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే శంకర్



**నందిగామ డిసెంబరు7,ప్రభాతవార్త:** మృదుస్వభావి, జనహృ దయనేత షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీని కలిసి ఆమె ఆశీర్వాదం తీసుకున్నారు. గురువారం హైదరాబాద్ ఎల్‌బి స్టేడియంలో తెలం గాణ ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ప్రమాణస్వీ కారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. భారీ బహిరంగ సభకు విచ్చేసిన ఆమెకు వీర్లపల్లి రెండు చేతులు జోడించి వినంమ్రపూర్వకంగా శిరస్సు వంచి నమస్కరిం చగా ఆమె ప్రతి నమస్కారం చేశారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు దక్కిన అరుదైన గౌరవాన్ని హర్షిస్తూ షాద్‌నగర్ నియోజకవర్గం లో హాట్‌టాపిక్‌గా మారింది.

# ఆరు గ్యారంటీలు పక్క అమలు చేస్తాం : కావలి చంద్రశేఖర్

**షాబాద్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి, ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆరు గ్యారంటిలను పక్క గా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ అన్నారు. గురువారం రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా హైతా బాద్‌లో స్వీట్లు పంచి పెట్టి సం బురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్న య్య, పొన్న జయమ్మవెంకట్‌రెడ్డి, హైతాబాద్ ఉప సర్పంచ్ చంద్రారెడ్డి, నాయకులు అత్తెలి శ్రీనివాస్‌రెడ్డి, సుభా ష్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, పోచ య్య, రవి, కిషన్, ముబీన్, నర్సింలు తదితరులు ఉన్నారు.



స్వీట్లు పంచిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్



నారాయణపూర్ బిఆర్ఎస్ నాయకులు రెండోసారి గెలుపొందిన ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన దృశ్యం

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి అభినందనలు

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ ఎమ్మెల్యేగా రెండోసారి గెలుపొందిన మాజీ మంత్రి సిహె చ్ మల్లారెడ్డిని ఎంసిపల్లి మండల, నారాయణపూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు వెళ్లి మర్యాదపూర్వకంగ కలిసి అభినందనలు తెలియజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్ గ్రామం నుంచి మండల, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంకు వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియజేశారు. రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందటం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి మేడ్చల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందనుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ గ్రామ సర్పంచు యు.రాంచంద్రయ్య, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్ధి అంజనేయులు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు ఎం. సురేశ్‌గౌడ్, గ్రామ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కె.రాజు, ప్రధాన కార్యదర్శి కమ్మరి శ్రీను, పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, దశరథ, ప్రవీణ్, ప్రకాశ్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్కి నర్సింహులు గౌడ్‌కు అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న అక్కి నర్సింహులుగౌడ్

**కొత్తూర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త :**

కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన కవి అక్కి నర్సింహులుగౌడ్‌కు అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ శంకర్ మఠ్‌లో తెలంగాణ తెలుగు భాషా పరిర క్షణ సంస్థ వారు నిర్వహించిన కార్తీకమాస వైశిష్ట్యం కవిసమ్మేళనంలో కవి నర్సింలుగౌడ్ పాల్గొన్నారు. ప్రముఖ కవుల, ఆధ్యాత్మికవేత్తల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కవి నరసింహాగౌడ్ మాట్లాడుతూ.... ఇలాంటి మహోత్తమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం తనకు లభించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బడేసాబ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త అనంతలక్ష్మి, ప్రముఖ సంస్కృత పండితులు రాములు, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బైరాంగిప్రభు, ప్రముఖ కవయిత్రి రాధాకుసుమ తదితరులు ఉన్నారు.

## నూతన సిఎం రేవంత్‌రెడ్డికి టిజిఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు

### యూనియన్ శుభాభినందనలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ ఏర్పాటుకు రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎ.రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగ టిజిఓ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు యూనియన్ నాయకులు శుభాభినందనలు తెలియజేశారు. టిజిఓస్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్సు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. నరహరిరావు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాంచందర్, కోశాధికారి వి.శ్రీరామ్, సంఘ సభ్యులు సిఎం రేవంత్‌రెడ్డికి హారిక శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నూతన ప్రభుత్వంలో కొలువుధీరిన మంత్రులకు కూడ యూనియన్ తరపున శుభా కాంక్షలు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నూతన ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటు పడుతుందని, ప్రభుత్వం ఉద్యోగులకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డు శాఖను మరింత పటిష్టం చేసేందుకు నూతన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కూడ వారు ఆకాంక్షను వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వానికి తమ పూర్తి సహకారం ఉంటుందని వారు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి అవార్డును అందుకున్న డిఇఓ విజయకుమారి

### అభినందించిన పిఆర్‌టియు తెలంగాణ జిల్లా శాఖ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఐ.విజయకుమారికి జాతీయ స్థాయిలో ఇన్నోవేషన్ అవార్డును కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా అందుకోవటం జిల్లా పిఆర్‌టియు తెలంగాణ శాఖ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామరెడ్డిలు, మరి కొందరు పాల్గొని ఆమెను సన్మానించి అభినందించారు. గురువారం మేడ్చల్ జిల్లా డిఇఓ విజయకుమారిని కలిసి వారు అభినందనలు తెలియజేశారు. దీనిలో వారితో పాటు పిఆర్‌టియు తెలంగాణ శాఖ మల్కాజ్‌గిరి మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రావు, కాప్రా మండల అద్యక్షులు ఎన్.మల్లేశం లు కలిసి డిఇఓకు శుభాకాంక్షలు తెలిపారు.



విజయకుమారిని సన్మానించి అభినందించిన జిల్లా పిఆర్‌టియు తెలంగాణ శాఖ అధ్యక్షులు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రామిడి వెంకట్రామ్‌రెడ్డి

# గ్రామపంచాయతీ ఎన్నికలకు సిద్ధం చేస్తున్న అధికార యంత్రాంగం

### మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 61 గ్రామపంచాయతీలు

### 606 వార్డులు.. ఎన్నికల కోసం కసరత్తులు షురూ..

### వచ్చే ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీకాలం పూర్తి



అలియాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయ భవనం దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీల సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీ కాలం వచ్చె 2024 ఫిబ్రవరి1వ తేదీతో ముగుస్తున్నందున ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం సిద్ధం అవుతుంది. అయితే రాష్ట్ర ఎన్నికల కమిషన్ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణకు ఏర్పాట్లు చేయటానికి ఉత్తర్వులు కూడ ఈ నెల 4వ తేదీన జారీ చేసింది. మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ 61 గ్రామపంచాయతీలు ఉండగ, 606వార్డులు ఉన్నాయి. వీటికి ఎన్నికలు నిర్వహించటానికి సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జిల్లాల కలెక్టర్లకు గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఉత్తర్వులు కూడ అందినట్లు సమాచారం. పోలింగ్ కేంద్రాల, పోలింగ్ అధికారుల, సిబ్బంది ఏర్పాటుకు జిల్లా పంచాయతీ సంబంధిత అధికారులు ఇప్పటికే వివరాలు సేకరించినట్లు తెలుస్తుంది. అయితే గ్రామపంచాయతీల సర్పంచు, వార్డుసభ్యుల పదవులకు ఎన్నికలు జరుగనున్నందున ఓటర్ల, పోలింగ్ కేంద్రాల వివరాలు సమీకరించినట్లు స్పష్టం అవుతుంది. మూడు నెలలోపే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయటానికి కసరత్తులు చేపడుతున్నట్లు తెలుస్తుంది. ఒక పోలింగ్ కేంద్రంలో 200 ఓటర్ల వరకు ఒక పోలింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక పోలింగ్ ఆఫీసర్, 201నుంచి 400వరకు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ ఆఫీసర్లు, 401నుంచి 650వరకు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ ఆఫీసర్లు ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఒక వార్డులో 650మంది ఓటర్ల కంటే ఎక్కువగ ఉంటే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సూచించినట్లు స్పష్టం అవుతుంది. పోలింగ్ అధికారులను, సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా విధులకు కేటాయించనున్నారు. ఎన్నికల ఆర్‌ఓలను కూడ నియమించటానికి జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తర్వులు జారీ కానున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ చట్టం ప్రకారం ఐదేళ్ల పదవీ కాలం ముగిసిన వెంటనే ఎన్నికలు నిర్వహించటానికి అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉన్నందున అదే విధంగ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయిలో సంబంధిత పంచాయతీ అధికారులు అందరు కూడ ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లను చేయటానికి సిద్ధం అవుతున్నట్లు చెప్పవచ్చు. ఓటర్ల వివరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు విషయంపై సంబంధిత అధికారులు వివరాలు సమీకరిస్తూ తగు కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తుంది. రెండ నెలలలోపే సర్పంచు, వార్డుసభ్యుల ఐదేళ్ల పదవీ కాలం ముగియనున్నందున ఎన్నికల నిర్వాహణకు సంబంధించి ఏర్పాట్లు సంబంధిత అధికారులు సిద్ధం చేస్తున్నట్లుగ స్పష్టం అవుతుంది.

# నియంత పాలనకు స్వస్తి.. ప్రజా పాలనకు నాంది

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన శంకర్



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, డిసెంబర్ 7, (ప్రభాతవార్త) :** సామాన్య ప్రజలను అష్టకష్టాలు పెట్టి నియంతలా కొనసాగించిన బీఆర్ఎస్ పాలనకు స్వస్తి చెపుతూ... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు తన ప్రమాణస్వీకారంతో ప్రజా పాలనకు నాంది పలికారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నాయకుడు ప్రజల కష్టాలు తీర్చేలా ఉండాలి కాని ప్రజలను అడ్డుకునేలా బారికేడ్స్, గ్రిల్స్ ఏర్పాటు చేసి వారిని ఇబ్బందులకు గురిచేయొద్దనే ఉద్దేశ్యంతో ప్రగతి భవన్ వద్ద వాటిని తొలగించడం జరిగిందని ఆయన అన్నారు. గురువారం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, జడ్పీటీసీలు వెంకట్‌రాం రెడ్డి, తాంద్రవిశాల శ్రవణ్‌రెడ్డి తదితర నాయకులు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకరం అనంతరం సీఎం ఛాంబర్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినికి ప్రత్యేకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో ప్రత్యేకంగా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణరాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కళలు కన్న ఇంది రమ్మ రాజ్యం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాబోతుందని, ప్రజల కష్టాలు తీరబోతున్నాయని ఆయన అన్నారు. గత 10 ఏళ్లుగా ప్రజలు తమ కష్టాలు చెప్పుకోవడానికి ప్రగతి భవన్‌కు వస్తే వారిని భా రీకేడ్లతో, గ్రిల్స్‌లో అడ్డుకొని బీఆర్ఎస్ నియంత పాలన చేసిందని, మన ముఖ్యమంత్రి ఆ నియమాలకు స్వస్తి చెబుతూ ప్రగతి భవన్‌ను ప్రజా భవన్‌గా మార్చి వాటిని తొలగించారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట ఇస్తే ఆమాట నిలబెట్టుకుంటారని అందుకే ఎన్నికల ముందు ప్రభుత్వం వస్తే మొదట నీకే ఉద్యోగం ఇస్తాన అని మరుగుజ్జు యువతికి మాట ఇవ్వడంతో ఆమాటనే ప్రమాణస్వీకరం రోజే నిలబెట్టుకున్నారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీల పై మొదటి సంతకం చేయడం శుభ పరిణామం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కొనియాడారు.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికారుల ముందస్తు చర్యలు

### వచ్చే నెలతో ముగియనున్న పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం

**కందుకూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగింపు దశకు రావడంతో తదుపరి కార్యాచరణపై ఉన్నతాధికారుల సూచనల మేరకు సంబంధిత అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది. గ్రామాల వారిగా ఉన్న సర్పంచ్‌ల, వార్డు మెంబర్‌ల రిజర్వేషన్‌లు, గతంలో ఉన్న ఓటర్లు, ప్రస్తుతం ఉన్నఓటర్లు సంఖ్య, ఓటర్ల సంఖ్య పెరిగితే వార్డుల సంఖ్య ఎక్కువ చేయవలసి ఉంటుందా అనె సమాచారాన్ని అధికారులు పంచాయతీల నుండి సేకరిస్తున్నారు. అదువిదంగా గ్రామాల వారిగా ఉన్న పోలింగ్ కేంద్రాల సంఖ్య దానికి కావలసి పోలింగ్ సిబ్బంది వివరాలు ఆయా బూతులలో వసతిసౌకర్యాలు అనువైన స్థలాలు వంటి వాటిపైన అధికారులు సమాచారం సేకరిస్తున్నారు, మండల పరిదిలో 35 గ్రామపంచాయతీలు ఉండగా 312 వార్డులు ఉన్నాయి, మండలంలో ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా విడుదలైన ఓటర్ల జాబితా ప్రకారం 51,040 ఓట్లు ఉన్నాయి. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే ఓట్ల సంఖ్య పెరిగినట్లు తెలుస్తుంది. మండల పరిదిలో ఉన్న 35 గ్రామ పంచాయతీల రిజర్వేషన్‌లు 16 అన్‌రిజర్వు చేయగా ఎస్‌సి కేటగిరి కింద 8, బిసి కేటగిరికింద 6, ఎస్‌టి కేటగిరికింద 5 స్థానాలచొప్పున కేటాయించడం జరిగింది. అదేవిదంగా పంచాయతీ వార్డుల వారిగా రిజర్వేషన్ ప్రక్రియ జరిగింది. పంచాయతీల పదవీ కాలం జనవరి చివరినాటికి పూర్తికావస్తుండగా ఎన్నికల నిర్వహనకోసం అధికారయంత్రాంగం కార్యాచరణ చర్యలు చేపడుతుండగా రిజర్వేషన్‌ల ప్రక్రియలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటాయ అన్న ప్రశ్న అధికారులను అలోచనలో పడేసింది. గత ఎన్నికల సందర్భంగా జరిగిన రిజర్వేషన్‌లు రెండు పర్యాయాలు అమలులో ఉంటాయని వార్తలు వెలువడ్డాయి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు స్థానిక సంస్థల రిజర్వేషన్ ప్రక్రియ సమంజసంగా లేదని దతమాశా పద్ధతిన బిసిలకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బిసి కేటగిరికి రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని ప్రకటించడం జరిగిందని అనుకున్న విధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. స్థానిక సంస్థలు పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం ముగింపుదశకు చేరుకుంది ఈ సమయంలో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రకటించిన విదంగా రిజర్వేషన్‌లలో మార్పులు చేర్పులు చేయాలంటే చట్ట సభలద్వారా చర్యలు తీసుకోవలసి ఉంటుంది. అధి జరగాలంటే సమయం తీసుకుంటుంది. ఈ విషయమై సట్ట సభల ఆమోదం పొందాలంటే శాసనసభలో అధికార పార్టీకి అవుసరమైన సంఖ్యాబలం ఉన్నా శాసనమండలిలో కాంగ్రెస్ పార్టీకి అనుకున్న బలం లేదు. ఈ సమయంలో రిజర్వేషన్‌ల సవరణ జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయని తెలుస్తుంది. సత్వరం పంచాయతీలకు ఎన్నికలు జరిగితే పాతరిజర్వేషన్‌ల ప్రకారం జరుగుతాయని రిజర్వేషన్ ప్రక్రియలో మార్పులు జరగాలంటే గ్రామ పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన తరువాత ప్రత్యేక అధికారుల పాలన పెట్టి సమయం కోసం వేచిఉండి రిజర్వేషన్‌ల సవరణల ప్రక్రియ చేపట్టిన తరువాత ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని ఈ విషయంలో ప్రభుత్వం ఏమి నిర్ణయం తీసుకుంటుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగాఉంది.

నిబంధనల మేరకు అధికార యంత్రాంగం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ చేపడుతుండగా గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకులు అశావహులు పోటీలో నిలవడానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నేనుసహితం అన్నట్లు తమ అనుయాయులతో చర్చలు మొదలుపెట్టారు. ఎన్నికలంటు వస్తే ఎంత ఖర్చు ఉంటుంది ఇటీవల జరివల జరిగిన శాసన సభ ఎన్నికల సమయంలో ఆయా పార్టీల నాయకులే ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి పెద్దమొత్తంలో ఖర్చుచేయడం జరిగింది. పంచాయతీ ఎన్నికలలో ఇంకా ఓటర్లుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు పెరుగుతుందని ఆయా గ్రామ పంచాయతీల అదాయ వనరుల సర్పంచ్‌కు ఉండే విలువ వంటివి పరిగణలోకి తీసుకుని నాయకులు ఎన్నికల సమరానికి సమాయత్త మవుతున్నారు. గత ఎన్నికలలో గెల్చినవారు పదవీ విలువను తెలుసుకుని మళ్లీ పోటీచేయడానికి ఉవ్విలూరుతుండగా గతంలో ఒడినవారు ఈసారి ఎలాగైనా గెలవాలని ప్రణాళికలు రచిస్తున్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది దాని ప్రభావం ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపవచ్చని పరిశీలకుల వాదనగా వినిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ఆరు గ్యారెంటీలపై తొలి సంతకం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

## పోరాట యోధుడికి పట్టాభిషేకం

### తెలంగాణా సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

### కొడంగల్ నుంచి భారీగా తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

**కొడంగల్,డిసెంబర్ 7ప్రభాతవార్త :** అందరు అనుకున్న నాయకుడికే అదిష్టానం ఒకే చెప్పడంతో ప్రజా అమోదం పొందిన ప్రజా ప్రతినిధికే తెలంగాణా పగ్గాలు అప్పగించడంతో పోరాట యోధుడికే పట్టాభిషేకం జరిగింది. గురువారం హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ,ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,కర్నాటక సీఎం సిద్ధరామయ్య,డిప్యూటీ సీఎం డికె.శివకుమార్‌లతో పాటు ఆయా రాష్ట్రాల సీఎం హజరైయ్యారు.మధ్యాహ్నం 1:04 గంటలకు కొడంగల్‌తో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన అశేష జనవాహిన మద్య రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ సమక్షంలో తెలంగాణా 2వ ముఖ్యమంత్రిగా కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. రేవంత్‌రెడ్డి అను నేను అంటూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలో ప్రజలు హర్షద్వనాలు మిన్నంటాయి. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతు నిరుద్యోగుల పక్షాన,అమరవీరుల పక్షాన నన్ను నమ్ముకున్న ప్రజలకు అండదండాలు ఉంటాయని,ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రజల హర్షాతిరేకాల ద్వనులు వినిపించాయి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నాడు తెలుగుదేశం పార్టీలో ప్రతిపక్ష హోదాలో ఎలాంటి అధికారం లేకపోయినప్పటికి కొడంగల్‌ను ఎంతో అభివృద్ధి పథంలో తీసుకుపోయిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో కొడంగల్‌ను ఏ తీరులో అభివృద్ధి చేస్తారోనని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కాగా సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్,దౌల్తాబాద్,బొంరాస్‌పేట్,మద్దూర్,కోస్గీ, గుండుమాల్, కొత్తపల్లి, దుద్యాల మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, రేవంత్‌రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్ళారు.

## శామీర్‌పేటలో కోతుల బెడద తీర్చాలి



కోతుల సమస్యను పరిష్కరించాలని స్థానికులు పంచాయతీ కార్యదర్శి మౌనికకు వినతిపత్రాన్ని అందజేసిన దృశ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 7, ప్రభాతవార్త** శామీర్‌పేట గ్రామంలో కోతులు విపరీతంగ ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు వెంటనే వాటిని తరలించటానికి తగు చర్యలు తీసుకోవాలని శామీర్‌పేట గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనికకు స్థానిక నాయకులు, పలువురు ఫిర్యాదు చేశారు. గ్రామంలో వార్డులలో, బస్తీలలో కోతులు సంచరించటం వల్ల పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, కొంత మంది పిల్లలను గాయపరుస్తున్నాయని అన్నారు. అదే విధంగ కుక్కలు కూడ సంచరించటం అధికంగానే ఉన్నట్లు వాటిని గ్రామంలో సంచరించకుండ తగు చర్యలు గ్రామపంచాయతీ నుంచి తీసుకోవాలని పలువురు నాయకులు, గ్రామస్థులు కోరారు. గ్రామ నాయకులు బి.శివ, ఎం.శ్రీకాంత్, డి.వవన్, ఎండి ఇలియాస్, డి.బాల్‌రాజ్‌గౌడ్, వై.అంజనేయులు, జి.కృష్ణ, పోచయ్య, నర్సింలు, మరి కొందరు పాల్గొని పంచాయతీ కార్యదర్శి మౌనికను గ్రామపంచాయతీలో కలిసి వినతిపత్రం అందజేసి ముందుగ కోతుల బెడదను తీర్చాలని, కుక్కల సంచరించటాన్ని కూడ అరికట్టాలని వారు కోరారు.

## ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులకు అభినందనలు

### టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 7, ప్రభాతవార్త**

ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులను మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు బి.రవిప్రకాశ్ అభినందనలు తెలియ జేశారు. అదే విధంగ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా ఎ.రేవం త్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించటం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్‌లోని ఉద్యోగులందరి హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టె ప్రతి కార్యక్రమాన్ని సమర్ధవంతంగ క్షేత్రస్థాయిలో అమలు చేయటంలో పూర్తి సహకారం ఉంటుందని రవిప్రకాశ్ పేర్కొన్నారు.

## అదృశ్యమైన మహిళ మృతదేహం లభ్యం

### విచారణ ముమ్మరం చేస్తున్న పోలీసులు

**తాండూరు, డిసెంబరు 7, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో గత వారం రోజుల క్రితం అదృశ్యమైన మహిళ మృతదేహం లభ్యమైంది. ఇందుకు సంబంధించి తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుల్బర్గా జిల్లా మద్కల్ గ్రామానికి చెందిన సర్వాబి తాండూరులో అడ్డాకూలిగా పనిచేస్తుంది. గత నవంబరు 29న తాండూరు పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలో అడ్డమీదికి పని నిమిత్తం వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. దీంతో ఆమె భర్త మహమూద్ ఈ నెల 1న తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేప ట్టారు. విచారణలో భాగంగా పోలీసులు సీసీ ఫుటేజీని పరిశీలించగా పట్టణంలోని శాంత్‌మహల్ చౌరస్తాలోని కూలీల అడ్డామీద సర్వాబి అనే మహిళను ధారూర్ మండలం అలిపూర్ గ్రామానికి చెందిన కిష్టప్ప ఇందిరా చౌక్ వైపు తీసుకువెళ్లి పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో గురువారం పెద్దెముల్ మండలం తట్టేపల్లి అడవి ప్రాంతంలో అదృశ్యమైన మహిళ సర్వాబి కుల్లిన మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అయితే, అనుమానితుడిగా ఉన్న కిష్టప్పను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సీఐ రాజేందర్‌రెడ్డి వెల్లడించారు.